*వాసంతికి పెళ్లి కుదిరిపోయింది పెళ్లికొడుకు ఇంజనీరు, ఏదో కంపెనీలో వెయ్యి రూపాయల జీతం, బాదర బందీలు*

# కట్నంలేని పెళ్ళి



## డి. కామేశ్వరి

అనివాడు కొద్దో గొప్పో తండ్రి ఆస్తి పుచ్చుకొనేవాడేగాని అతని సంపాదనమీద ఆధారపడ్డవాళ్ళు ఎవరూ లేరు పెళ్లికొడుకు యోగ్యతలన్నీ విన్న అందరూ వాసంతి అదృష్టాన్ని పొగిడినవారే!

చదువుకున్నవాడు, పెద్ద ఉద్యోగస్తుడు, గొప్ప కుటుంబం ఎంత కట్నం అడుగుతారో ఏమిటో, తూగగలమో లేమో అని బెంగ పెట్టుకున్నారు, ఆడపిల్లవాళ్ళు కాని, మొగ పెళ్లివారింటికి వెళ్లి అన్ని విషయాలు మాట్లాడి వచ్చిన వెంకట్రామయ్యగారు మొహం కలకలలాడి పోతూండగా ఆనందంగా మగపెళ్లివారు కట్నం అక్కరలేదన్నారని చెప్పగానే అందరూ తెల్లపోయారు ఒక్క క్షణం ఆ తరువాత సంతోషంతో అందరి మొహాలు వికసించాయి వాసంతి అదృష్టాన్ని ముక్త కంఠంతో ప్రశంశించారు


'నిజంగా అసలు కట్నం వద్దన్నారు టండీ—' యింత పూర్తి నమ్మకం కుదరక కామాక్షమ్మ ఆరాతీసింది 'అసలేం జరిగిందో చెప్పండీ' అంటూ—

'నిజంగానూ అబద్ధంగానూ ఏమిటి — వద్దన్నారని చెప్పాగా — పాపం వియ్యంకుడుగారు ఎంత మంచివాడంటే 'అయ్యా— మా పెద్దమ్మాయికి పదిహేను వేలు కట్నం యిచ్చిన మాట నిజమే కానీ యిప్పుడు రిటైరయ్యాను, రెండో పిల్లకు అంత ఇచ్చుకోగల స్థితిలో లేను' అనగానే 'నేను మిమ్మల్ని కట్నం అడగలేదు కదండీ' అన్నారు చిరునవ్వుతో— తెల్లపోయాను నేను. 'మాకేం కట్నాలు అక్కరలేదు— ఎటొచ్చి ఆడవాళ్లు సరదాపడ్తారు కనక లత్తగారు ఆడబిడ్డల లాంఛనాలు మీ శక్తికొద్దీ జరిపించండి చాలు ఏదో మీకున్నదాన్లో ఓ రోజు పెళ్లి జరిపించండి చాలు' అన్నారే— నిజంగా ఆయన దేముడే అన్పించింది ఆ క్షణంలో ఈనాడూ యిలాంటివారున్నారంటే ఇదంతా మన అదృష్టం— ముఖ్యంగా వాసంతి అదృష్టం అనుకో' అన్నారు వెంకట్రామయ్యగారు ఆనందంగా తబ్బిబ్బు లవుతూ.

వాసంతి పెళ్లిముహూర్తం మరో నెలకే కుదిరింది ఇంట్లో పెళ్లి పనులు, బజారు పనులు— పెళ్లి హడావిడి ఆరంభమయింది.

''కట్నంలేదు— పిల్లకి కాస్త బంగారమన్నా పెట్టకపోతే ఏం అనుకుంటారోనండీ

అద్భుతమైన హోమ్ సినిమా
ప్రొజక్టరును పొందండి!




ఉచితంగా ఫిలిం మార్చుకొనవచ్చును

మీ అభిమాన సినీ తారలను, రంగులలో శృంగార, హాస్యదృశ్యాలలోను, ముష్టి యుద్ధాలు కార్టూన్లు 4' x 3' స్క్రీన్‌పై విద్యుత్ లేక టార్చి సహాయంతో ప్రదర్శించి ఆనందించండి. ఉత్సవాలు, ప్రదర్శనలలో సినిమా వేసి బాగా డబ్బుగడించండి. సూపర్ స్పెషల్ ప్రొజక్టరు ధర రు. **55** లు. 65 అడుగుల ఫిలింను, స్క్రీన్, ఫిల్ముజాబితా ఉచితంగా ఇవ్వబడును. (పోస్టేజి పాకింగురు. 10—) ప్రత్యేక సౌకర్యం. అదనంగా 65 అడుగుల ఫిలిం రు. 10 — త్వరగా ఆర్డరుపంపండి.

**ELITE HOME CINEMA,**
**C-48, Shyam park (Extn),**
**SHAHIBABAD (U.P.)**

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

ఆనందం. ఆరోగ్యం. సంపదా మీశక్తితో సాధించి మీ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోండి!

# అంబడిపూడి
# మాయామోశక్తి

మీలోదాగివున్న దివ్యశక్తి రహస్యం మీగెలుపుకుమార్గం. అపజయాల భయం పోగొట్టి మీరు తలచిన ప్రతిపని సాధించి తీరగలశక్తి నిచ్చే పుస్తకం

12 రూపాయలు పంపితే రిజిష్టర్డు పోస్టులో పంపుతాము V. P. పద్ధతి లేదు.

**జలజ ప్రచురణలు**
విజయవాడ-3

# కట్నం లేని పెళ్లి

బొత్తిగా మెడలో కాసున్నర గొలుసు రెండు జతల గాజులతో కన్యధార పోస్తే ఏం బాగుంటుందండీ — ఓ మూడు వేలు పెట్టి నెక్లెస్ సెట్ పెడదాం' అంది కామాక్షమ్మ — ఆ మాట సబబే అన్పించింది వెంకట్రామయ్యగారికి.

'కట్నం ఎలాగా వద్దన్నారు — బట్టలు కాస్త ఖరీదువి పెట్టాలిసువుండీ — అప్పగింతలకి కుటుంబానికంతటికీ పట్టుబట్టలు పెడదాం' — మరో ప్రతిపాదిక — తల ఆడించారు వెంకట్రామయ్యగారు.

'పాపం లాంఛనాలొక్కటే చాలన్నారు — బొత్తిగా ఆడపడుచులకీ అత్తగారికీ నూట పదహార్లిస్తే బాగుంటుందా అమ్మా —' పెద్ద కూతురు చిన్న సందేహం — అవునవును అనుకున్నారందరూ — అత్తగారికి ఐదు వందలు, ఇద్దరు కూతుళ్లకి అయిదు వందలు వెయ్యి రూపాయలు లాంఛనాలకి కేటాయించారు.

'వెండి కంచం చెంబయినా యివ్వడం లేదు మనం అల్లుడికి రెండు మూడు మంచి సూట్లు కుట్టిద్దాం నాన్నా' పెద్దకొడుకు సలహా.


'ఉంగరం మాత్రం చేయించాలి సుమండీ, చిన్నమెత్తు బంగారం పెట్టితీరాలి అల్లుడికి'

'కట్నం వద్దన్నారు — బొత్తిగా పానకం బిందెలు ఇత్తడివి యిస్తే బాగుండదేమో — స్టీలువి కొందాం'

'కట్నం ఖర్చు లేదు — అక్కయ్యకంటె మంచి చీరలు కొనుక్కుంటాను నేను' పెళ్లి కూతురు తెగేసి చెప్పింది వెయ్యి రూపాయలు చీరలకి శాంక్షన్ చేశారు అందరూ.

'నాన్నా, వాళ్లింట్లో అందరూ పెద్ద ఉద్యోగస్థులు — ఫారెన్ రిటర్న్‌డ్స్ — పెద్ద కూతురు డాక్టరు — మొగుడు ఫారెన్ రిటర్న్‌డు కొడుకు రెండు వేల రూపాయల జీతగాడు పెద్ద కోడలు సరేసరి పెద్ద కుటుంబంలోంచి వచ్చింది అబ్బో వాళ్లింట్లో అంతా మోడర్న్‌గా వుంటారు. భోజనాలకి టేబిల్ మీల్స్ అరేంజ్ చేస్తే బాగుంటుంది కింద కుర్చోరువాళ్లు' పెద్ద కొడుకు చెప్పేశాడు

'వాళ్లుండేది మూడు పూటలు, మనం కక్కుర్తిపడకుండా నాలుగు రకాల స్వీట్సు, హాట్సు చేయించాలి, నలుగురు వంటవాళ్లని




అమృతాంజన్ ఇన్‌హేలర్ ముక్కు దిబ్బడ, ముక్కు కారడం, తలలో దిమ్మ వెంటనే ఉపశమనం కల్గించి శీఘ్రంగా నివారిస్తుంది ఎందుకంటే ఇందులో జలుబులను శీఘ్రంగా నివారించి వెంటనే ఉపశమనం కల్గించే ఔషధాలు ముఖ్యమైనవి ఐదు చేర్చబడినందువల్ల చేతి దగ్గర ఎప్పుడూ అనువుగా ఒక అమృతాంజన్ ఇన్‌హేలర్‌ను పెట్టుకోండి!

**అమృతాంజన్ లిమిటెడ్**
14/16 లజ్ చర్చి రోడ్డు
మద్రాసు 600 004

SAA/AM/1939 TEL

ఒక నదీతీరంలో ఒక యోగి ఆశ్రమాన్ని ఏర్పరచుకొని భగవత్ప్రాప్తి కోసం సాధన చేస్తూ ఉండేవాడు ఆ నదికి అవతలి గట్టున కొంత దూరంలో ఒక గ్రామం ఉన్నది ఆ గ్రామంలోని ప్రజలు తరచు ఆయనను దర్శించి ధర్మోపదేశం పొందుతూ ఉండేవారు

ఆ ఊరిలోని ఒక ఆసామికి ఆయనయెడల గొప్ప గౌరవం అందువల్ల ప్రతిదినం ఆ యోగిని దర్శించి, హితోపదేశం పొందుతూ ఉండేవాడు

ఆశ్రమానికీ, గ్రామానికీ నడుమ ఉన్న నది చాలా చిన్నది ఎప్పుడో వర్షాకాలంలో ఏ నాలుగైదు రోజులలో తప్ప రాకపోకలకు ఎట్టి అభ్యంతరమూ ఉండేది కాదు

ఒకనాడు అతడు యోగిదగ్గరకు వచ్చి చీకటి పడేవరకూ ఏవేవో ప్రశ్నలు వేస్తూ, సమాధానాలు తెలుసుకుంటూ ఉన్నాడు ఇంతలో పెద్ద వర్షం ఎడతెగకుండా కురవడం వల్ల ఆరాత్రికి అక్కడనే ఉండిపోవలసివచ్చింది ఉదయం చూసేసరికి ఆ నది రెండు ఒడ్డులూ ఒరిసి పారుతున్నది దానిని దాటడం అతనికి అసాధ్యం అనిపించింది.

అతడు యోగికి స్వామీ! నేను ఈ పూట ఊరు చేరుకోక తప్పదు నదిపూర్తిగా పారుతున్నది నేను దీనిని దాటి ఊరు చేరుకునే ఉపాయం అనుగ్రహించాలి' అని మనవిచేసి ప్రాధేయపడ్డాడు ఆయోగి క్షణం ఆలోచించి ఒక సంచిలోనుంచి ఒక తాయెత్తు తీసి, అతని చేతిలో ఉంచుతూ 'దీనిని గట్టిగా పట్టుకో జారవిడువకు మామూలుగానే ఏటిలోనుంచి వెళ్లు. సులభంగా ఏరు దాటగలవు' అని చెప్పాడు 'సరే' అని ఆ గ్రామస్థుడు నదిలో అడుగుపెట్టగా, అది నీటిమీద తేలినది నేలమీద నడిచినట్లే నీటిమీద నడవడం సాధ్యమయింది. ఇది అతనికి ఆశ్చర్యం కలిగించింది అది తాయెత్తు మహత్తే అని గ్రహించిన అతనికి అందులో ఏమున్నదో చూడాలని బుద్ధి పుట్టింది ఆ తాయెత్తును విప్పి చూడగా లోపల చిన్న కాగితం ముక్కపయి భగవన్నామం కనిపించింది 'ఏమో అనుకున్నాను ఓస్! ఇంతేనా ? ఇలా నేనూ తాయెత్తు తయారు చెయ్యగలను ఆయన ఘనత ఏమిటి ?' అనుకున్నాడు అతడు. ఆ యోగిపై అసంతృప్తి కలిగింది

ఇకనేముంది ? అతడు ఆ నీటిలో మునిగిపొయ్యాడు నమ్మకం ఉన్నంతసేపూ ఆ తాయెత్తు పని చేసింది దానిపై నిరసన భావం ఏర్పడగానే అది నిరుపయోగమయి పోయింది

పాము మంత్రం, తేలు మంత్రం మొదలైనవి కూడా ఇంతే గుట్టుగా ఉండిన వాటిపై నమ్మకం వుంటే అవి పనిచేస్తాయి ఆ మంత్రాక్షరాలు తెలుసుకుని 'ఇంతేనా ?' అని అనుకుంటే అవి నిరుపయోగంగానే ఉండిపోతాయి భావనను అనుసరించే పని జరుగుతుంది.

లౌకిక విషయాల్లోనూ ఇంతే ఒక మనిషిని నమ్మి అతడు చెప్పినట్లు జరిపితే మనిషి కృతార్థుడౌతాడు నమ్మిక లేకపోతే నానావస్థలూ పడవలసి వుంటుంది

'ఎవరిని నమ్మేదీ ?' అనేది వేరే విషయం.

---

మంచివాళ్లని కుదర్చండి '' కామాక్షమ్మ ఆర్డరు జారీ చేసింది

'నలుగురు వడ్డనవాళ్లని కూడా మాట్లాడండి నాన్నా వూరికే వాళ్లముందు మనం వడ్డనవాళ్లలా వడ్డించుటే తేలికయిపోతాం' పెద్దకూతురు

'విడిది అంటూ ఏవో రెండు గదులు యిస్తే బొత్తిగా బాగుండదు కింద పడుకోపెట్టడం ఏం బాగుంటుంది ఏదన్నా గెస్ట్ హౌస్ చూద్దాం నాన్నా లేదంటే హోటల్లో రూమ్సు బుక్ చేద్దాం మూడు పూటలే గదా —' చిన్నకొడుకు

''అన్నట్టు ఏమండోయ్! ప్రయాణం ఖర్చులు ఒకవైపు యివ్వడం మన రివాజు వాళ్లడగలేదుకదా అని ఎగగొడితే మనసులో ఏమనుకుంటారో ? అది మాత్రం మరిచిపోకండి ''

''వరేయ్ బాబూ! తీరావేళకి దొరక్కపోవచ్చు ముందుగానే మంచి కళ్యాణమండపం రిజర్వ్ చేయించుకోవాలి ఆ పని చూడు! బొత్తిగా యింత చిన్న యింట్లో పెళ్లిచేస్తే దర్జాగా వుండదు '' వెంకట్రామయ్యగారు ఆ పని పెద్దకొడుక్కి పురమాయించారు.

## కట్నం లేని పెళ్లి

''పెళ్లయిన వెంటనే పిల్లని తీసుకెళ్లిపోతామన్నారు కాపురానికి కట్నం ఎలాగూ లేదుకనక దాని కాపురానికి కావల్సినవి నాలుగూ కొనియియ్యాల్సిందే వెండి కంచం చెంబు వద్దన్నారు కనుక ఆ డబ్బుపెట్టి స్టీలు సామాను కొనేద్దాం అలకపాన్పు లేదు కనక రేడియో అమ్మాయి కిచ్చేసి పంపితే సరి! ఫర్నిచర్‌కి ఓ రెండువేలు ఇచ్చేద్దాం ఏం కొనుక్కుంటారో వాళ్లిష్టం! అప్పుడు పైముండదు ముందే రెండు డన్‌లప్ పరుపులు కొనండి '' కామాక్షమ్మ లిస్టు చదివి ఆర్డరు జారీచేసింది

మొత్తానికి యింట్లో అందరి సలహాలు ఆచరణలోకి వచ్చాయి పెళ్లిరోజు రానే వచ్చింది అట్టహాసంగా, ఆడంబరంగా వాసంతి పెళ్లి ధూమ్‌ధామ్‌గా జరిగిపోయింది వియ్యాలవారందరిని ప్రతి క్షణం కనిపెడ్తూ ఏ లోటు రాకుండా సకల మర్యాదలు జరిపించారు ఆడ పెళ్లివారు నెస్‌కెఫే కాఫీ — పూటకో రెండు రకాల టిఫిను — నాలుగురకాల వంటలు. స్వీట్సు— అడుగడుగునా కూల్‌డ్రింక్స్ — టేబిల్‌మీట్స్ పెద్ద గెస్ట్‌హౌస్ అంతా విడిదిగా ఏర్పాటు వేణ్ణీళ్లు చన్నీళ్లు—యిది లేదు అదిలేదు అనకుండా ఆడపెళ్లివారు చేసిన ఏర్పాటులుచూసి చాలా మెచ్చుకున్నారు మొగ పెళ్లివారు ఏ అలకలు గొడవలు లేకుండా చాలా బాగా జరిగిపోయింది. ఎంతయినా కల్చర్డ్ ఫేమిలీ అనుకున్నారు ఆడ పెళ్లివారు


ఫెళఫెళా ఉదయం పెళ్లి — సాయంత్రం రిసెప్షన్ గ్రాండ్‌గా జరిగాయి తెల్లారి పెళ్లివారంతా వెళ్లిపోయారు ఆ మర్నాటు వుండి పెళ్లికొడుకు వాసంతిని తీసుకు వెళ్లాడు

మిఠాయివుండలు, చలిమిడి చేసి — స్టీలు సామాను పాక్ చేయించి, డన్‌లప్‌లు, బాంబే డైయింగ్ దుప్పట్లు — రెండు పెట్టెలనిండా చీరలు — రేడియో — ప్రెజెంటేషన్లు సామాన్లు రెండు పెట్టెలు— ఫర్నిచర్‌కి రెండువేల రూపాయల చెక్కుతో వాసంతిని కన్నీళ్లతో కాపురానికి సాగనంపారు అందరూ

పెళ్లివారు వెళ్లాక ఆడ పెళ్లివారు కాళ్లు చేతులు చలిమిడి ముద్దయి కదలలేక

...ల్గ రోజులు పడకలేసి రెస్టు తీసుకున్నారు. వెళ్లవలసిన సామానులు వెళ్లి—చేర్చవలసిన వ్చేలు బల్లలు చేర్చి—చెల్లించాల్సిన బిల్లులు ల్లించి యిల్లు యధాప్రకారం అయ్యాక ంకట్రామయ్యగారు సావకాశంగా బిల్లులు లెక్కలు ముందేసుకుని కూడికలు తీసివేతలు ఆరంభించారు


ఎన్నిసార్లు కూడినా ఎన్నిసార్లు తీసివేసినా పదిహేనువేలు కట్నం యిచ్చి చేసిన పెద్ద కూతురు పెళ్లి ఖర్చు ఇరవై రెండువేల్లు. దమ్మిడీ కట్నంలేని చిన్నకూతురు పెళ్లికి ఇరవై ఐదు వేలు ఎలా అయిందో తెలియక లెక్కలు ఎక్కడ తప్పో అని వెంకట్రామయ్యగారు పాపం లెక్కలు చేస్తూనే వున్నారు యింకా—!

# విజయవంతమైన బాధాహారిణి

శాలోఫేన్ బాధా నివారణ మాత్రలు తలనొప్పులను అతి త్వరగా తగ్గించి ఉపశమనం కలించడానికి ప్రత్యేక యోగంతో సూత్రీకరించబడ్డాయి శాలోఫేన్ బాధా నివారణ మాత్రలలో అతి అమోఘంగా నొప్పులను పోగొట్టే అస్ప్రిన్ ఉంటుంది ఈ అస్ప్రిన్ ఫెనాసిటిన్‌తో మరింత శక్తివంతం చేయబడింది—అంటే తలనొప్పులు, ఒలుబులు, పళ్ల నొప్పి, ఫ్లూ జ్వరాలు, ఒళ్లు నొప్పులు అతిత్వరగా తగ్గిపోతాయి.

శాలోఫేన్ బాధా నివారణ మాత్రలు ఏళ్ల తరబడి ఇంటి మందులకు విశ్వాసాన్ని ఆర్జించిన అమృతాంజన్ లిమిటెడ్‌వారే తయారుచేస్తున్నారు—ఇంతకీ శాలోఫేన్ మాత్ర వెల 7 పైసలు మాత్రమే.




## శాలోఫేన్—అమోఘమగు నిరపాయకరమైన నొప్పుల నివారిణి

SAA/AMS/1999 TEL

అమృతాంజన్ లిమిటెడ్‌వారి నమ్మకమైన తయారీ